## మూడు గంటల కరెంట్ ఎట్ల సరిపోతది..?



ఇనుగుర్తి: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అన్నీ కష్టాలే.. గతలో కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఏనాడూ కంటినిండా నిద్రకూడా పోలే. కరెంట్ కోసం రాత్రంతా జాగారం చేసేటోళ్లం. రాత్రిళ్లు పొలాల దగ్గరకు పోతే పురుగులు, పాములు, తేళ్లు కరిచేవి. కరెంట్ షాక్‌తో ఎందరో రైతులు చనిపోయారు. ఆ బాధలు మళ్లీ రావద్దు. తెలంగాణ వచ్చిన తర్వాతనే బాధలు తీరినయి. సీఎం కేసీఆర్ 24గంటల కరెంటు ఇస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంట్ చాలు అంటున్నరు. ఎట్ల సరిపోతది? వాళ్లు ఎన్నడన్నా ఎవుసం చేసింండ్రా? వాళ్లు వస్తే మళ్లీ నరకంలో పడేస్తరు. 24గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వమే మాకు కావాలి.

*–భూక్యా లచ్చునాయక్, రైతు, బొత్తల్లతండా చిన్ననాగారం*

## కేసీఆర్ వల్లే ఎవుసం పండుగలా మారింది



గార్ల: నాకు మూడు ఎకరాల భూమి ఉన్నది. రెండు దఫాలుగా రైతు బంధు రూ.30 వేలు వస్తున్నది. 24 గంటల కరెంట్ సరఫరా అవుతుండడంతో ఎప్పుడంటే అప్పుడు పోయి పొలాలకు నీళ్లు పెట్టుకుంటున్నం. రాత్రిపూట బాయిల కాడ ఉండాల్సిన బాధలు పోయినయ్. కాంగ్రెస్ నాయకులు ధరణి పోర్టల్ వ్యవస్థ తీస్తే రెవెన్యూ కార్యాలయం చుట్టూ దళారులు తిరుగుతారు. రిజిస్ట్రేషన్ భారీ మొత్తంలో అధికారులు వసూళ్లు చేస్తరు. రైతులను మోస చేస్తరు. కాంగ్రెసోళ్ల మాయ మాటలు నమ్మితే రైతులకు కష్టాలే వస్తయి. 70 ఏళ్లు పాలించిన కాంగ్రెస్‌కు అప్పుడు రైతుల కష్టాలు తెలువవా? రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రజలను మోసం చేసే కుట్ర పన్నుతున్నది. మళ్లీ సీఎం కేసీఆర్ సారే రావాలి.

*–షేక్ మౌలనా, రైతు, గార్ల*





పెనుగొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సీఎం కేసీఆర్‌తోనే రైతుల సంక్షేమం

కేసముద్రం, నవంబర్ 21: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రైతులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయనిఎంపీటీసీలు దుబ్బాకుల వెంకన్న, గుజ్జునూరి రాజు అన్నారు. మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ గెలుపు కోరుతూ మంగళవారం మండలంలోని పెనుగొండ, కోరుకొండపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు పంటల పెట్టుబడికి రైతులకు ఆర్థిక సాయం చేయాలనే ఆలోచన రాలేదన్నారు. సీఎం కేసీఆర్ రైతుల, వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, బీఆర్ఎస్ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిందన్నారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితే రూ.400కే గ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా, పేద మహిళకు నెలకు రూ.3 వేలు అందిస్తారని తెలిపారు. బీరం రామ్మోహన్‌రెడ్డి, పనిక యాకమల్లు, పీ కొమురయ్య, రమేశ్, పుల్లారెడ్డి పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలే..

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 21: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అన్ని వర్గాల ప్రజలకు కష్టాలు తప్పవని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు అంగోత్ కిషన్‌నాయక్ అన్నారు. మంగళవారం ఉత్తరతండా జీపీలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పాలనలో తండాల్లో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అన్ని తండాల్లో సీసీ రోడ్లు దర్శనమిస్తున్నాయని, డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు చాంప్లా నాయక్, గోపినాయక్, జనార్దన్, బిక్కు, మంగ్త్యా నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధిపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి

మహబూబాబాద్ రూరల్: దళితుల అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని ఐక్య దళిత సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని కేటీఆర్ కాలనీలో నియోజకవర్గ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అన్ని దళిత సంఘాలు కలిసి బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇచ్చి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం ద్వారా వ్యాపారులుగా తీర్చిదిద్దారన్నారు. పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దళిత సంఘం నాయకులు కే ఎల్లయ్య, ఈ సుధాకర్, డీ రామకృష్ణ, పీ యుగేందర్, ఎం రఘు, వీరస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో నినాదాలు చేస్తున్న దళిత సంఘ నాయకులు


# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమై గోసపడుతాం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారు..
- కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టాలి
- జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

ఇనుగుర్తి, నవంబర్ 21: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరుతున్నారని జిల్లా యూత్‌ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుమారు 50మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు మద్దెల సుధాకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మొద్దని, వారు ఇచ్చే హామీలను ముందుగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేసి ఇక్కడ ఓట్లు అడగాలని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైతమని, కర్ణాటక పరిస్థితి వస్తుదన్నారు. మళ్లీ కరెంట్ కష్టాలు వస్తాయని, రాత్రిల్లు పొలాలకు నీళ్లు కట్టే రోజులు వస్తాయన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఎలగలబోయిన శ్రీను, బింగి శరత్‌బాబు, గుండాల మహిపాల్‌రెడ్డి, ముత్యాల వెంకన్న, నాయిని నరేశ్, పోలోజు శ్రావణ్, చిర్రబోయిన కొమురయ్య ఉన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ బైరు భద్రయ్య, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బైరు కొమురయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి చెడుపాక యాకూబ్, ఉపాధ్యక్షుడు చెడుపాక సురేశ్, సీనియర్ నాయకులు బొబ్బల ముత్తయ్య, వడపెల్లి కొండయ్య, బొమ్మెర వెంకన్న, ప్రగతివెంకన్న, మద్దెల కర్ణాకర్, యూత్ నాయకులు ఉడుత అనిల్ యాదవ్, వడపెల్లి సందీప్, బైరు వినయ్‌గౌడ్, బొమ్మెర సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



మ్యానిఫెస్టో కరపత్రాన్ని అందజేస్తున్న చంద్రయ్య, నాయకులు

### అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ఆదరించాలి

స్వరాష్ట్రన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టాలని పార్టీ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 61వ బూత్ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ హామీలు గ్యారెంటీ లేనివని, కర్ణాటకలో కూడా ఎన్నికల సమయంలో ఇలానే హామీలిచ్చి అక్కడి వారిని మోసం చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ మాటలతో మోసపోయామని తెలంగాణ ప్రజలు కూడా మోసపోద్దని కోరుతున్నారన్నారు. అద్భుతమైన సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గాడుదుల రాజన్న, జక్కుల విజేందర్, వల్లముల మహేందర్ పాల్గొన్నారు.

## వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

### జిల్లా వైద్యాధికారి అంబరీష

కేసముద్రం, నవంబర్ 21: వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని డీఎంహెచ్‌వో అంబరీష అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో కార్పొరేట్‌కు దీటుగా వైద్యసేవలు అందుతున్నాయని, సర్కారు వైద్యంపై నమ్మకం కలిగించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమకిచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట వైద్యులు కిశోర్, శ్రావణ్‌కుమార్, సురేష్, సిబ్బంది కృష్ణరంజన్, శ్రీనివాస్, రుక్మద్దీన్ ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎంపీటీసీ రోజా

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 21: మండలంలోని సీత్లాతండాకు చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీ వాంక్‌డోత్‌తు రోజా మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. రంజిత్‌కుమార్ ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ పేదల సంక్షేమ కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు పేర్కొన్నారు. మానుకోట అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్ నాయక్ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆవుల వెంకన్న, కిషన్‌నాయక్, నర్సింగ్ వెంకన్న, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.



రోజాకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రంజిత్‌కుమార్